# వెంకటపతి - సెకండ్ సెటప్

అప్పుడే ఆఫీసు నుండి వచ్చిన భర్త చేతిలో నుండి టిఫిన్ బాక్సు అందుకుని అది బరువుగా ఉండటం చూసి "అదేమిటి టిఫిన్ తినకుండా ఇంటికి తెచ్చేశారు. లంచ్ టైంలో తినలేదా?'' అనడిగింది అలివేలు.

"లేదు. మా స్టెనో హోటలుకు వెళ్దాం అంటే వెళ్ళాను'' అని అన్నాడు వెంకటపతి బట్టలు మార్చుకుంటూ.

రెండు రోజులు తరువాత మళ్ళీ అలాగే జరిగింది.

"మళ్ళీ ఇవాళ కూడా తినలేదా?''

"మా స్టెనో ఇంటి నుండి తెచ్చిన స్పెషల్ టిఫిన్ తినేసరికి, మరిక ఇది తిన్లేకపోయాను అలివేలూ'' అన్నాడు వెంకటపతి.

అలివేలు మనసులో అనుమానం ప్రవేశించింది. మర్నాడే మళ్ళీ ఇలాగే జరిగింది.

"మళ్ళీ ఇవాళేమయింది తినకుండా తెచ్చేరు?''

"ఈ రోజు శుక్రవారం కదా వాళ్ళమ్మగారు అమ్మవార్కి పూజ చేసి పులిహోర నైవేద్యం పెట్టారుట. నా కోసం స్పెషల్‌గా పంపించారు. తినక తప్పింది కాదు.''

"ఓహో దానికి తోడు తల్లి సపోర్టు కూడానా. పిల్లకి పెళ్ళి చేయలేక, నా మొగుడికి వలవేస్తున్నారు కాబోలు'' అని అనుకుంది మనసులో.

మరో రెండు రోజులు కూడా ఇలాగే జరిగింది. మొగుడు ఇంటికి ఆలస్యంగా రావటం కూడా మొదలు పెట్టాడు. అదేమని అడిగితే ఒకరోజు స్టెనో ఇంటికి వెళ్ళాననటం, ఇంకో రోజు స్టెనోతో సినిమాకి, మరో రోజు షికారుకు వెళ్ళాననటం—ఇవీ జవాబులు.

అలివేలు అగ్గిమీద గుగ్గిలం అయిపోయింది. లాభం లేదు, నా మొగుడు దాని వలలో పూర్తిగా పడిపోయాడు. సిగ్గూశరం లేకుండా బరితెగించి— స్టెనోతో షికారు వెళ్ళాను అని పెళ్ళాంతోనే చెబుతాడా? చూస్తాను దీని అంతు. మగాడ్ని నా మొగుడుని అని ఏం లాభం? దాని పనే చెప్తా. ప్చ్. నాకు అసలే నెత్తిమీద నీళ్ళకుండ. నాకు తోడుగా ఉండా ళ్ళు వదిన్ని తీసుకెళ్ళాలి. ఊరుకుంటే నా సంసారం నట్టేట్లో కలిసేట్లుంది— అనుకుంది అలివేలు.

మర్నాడు ఆఫీసు లంచ్ టైంకి ఉండాళ్ళుతో కలిసి మొగుడి ఆఫీసుకి వెళ్ళింది. వీళ్ళ రాసలీలలు రెడ్‌హేండెడ్‌గా పట్టుకోవాలి అని యమ ఉత్సాహంగా వెళ్ళింది.

ఆఫీసులో సీట్లలో ఒకరు ఇద్దరు ఉన్నారు. ఎదురుగా ఉన్న ప్యూను రంగయ్యను చూసి, "మీ అయ్యగారేరి?'' అని సమరోత్సాహంగా ప్రశ్నించింది. ఒకటి రెండుసార్లు అలివేలు ఇంటికి రావటం వలన, రంగయ్య అలివేలుకు పరిచయమే!

"అయ్యగారమ్మా— స్టెనోతో కలిసి క్యాంటీన్‌కి వెళ్ళారమ్మా పిలుచుకురమ్మంటారా?'' అన్నాడు.

"ఒద్దొద్దు. మమ్మల్నే అక్కడికి తీసుకెళ్ళు'' కంగారుగా అంది.

అద్దీ సరైన టైమ్‌కి వచ్చాం దొరికారు దొంగలు. చెప్తాను దాని సంగతి అందరి ముందూ నిలబెట్టి కడిగేస్తాను. కసిగా అనుకుంది మనస్సులో.

వీళ్ళని క్యాంటిన్‌లో ప్రవేశించటం చూసిన అలివేలు మొగుడు కంగారుగా దగ్గరికి వస్తూ, "అలివేలూ ఏమిటి? ఏమైంది? ఇంత అర్జంటుగా ఆఫీసుకి వచ్చావు?'' ఆత్రంగా అడిగాడు.

అతనికి జవాబుగా— "ఏది అదెక్కడ? మమ్మల్ని చూసి దాన్ని వెళ్ళిపొమ్మన్నారా? ఆ టక్కులాడి ఆట కట్టించడానికే వచ్చాం. చెప్పండి అదెక్కడ?''

"అదా? అదెవరు? ఎవర్ని గురించి అలివేలూ నువ్వు మాట్లాడేది?''

"అబ్బా ఎంత అమాయకుడిలా మాట్లాడుతున్నారు ఏమీ తెలియనట్లు. అదే! రోజా మీకు టిఫిన్లు తినిపించేది. మీతో రోజూ షికార్లు చేసేది. మిమ్మల్ని నాక్కాకుండా చెయ్యాలని చూసేది. అదే ఆ దెయ్యం ముండ ఎక్కడ దాక్కుంది'' వెంకటపతిని తోసుకుని క్యాంటీన్‌లోనికి వెళ్తూ అంది అలివేలు. ఈ గొడవకి స్టాఫ్ అందరూ అక్కడ చేరారు.

"అలివేలూ గొంతు తగ్గించి మాట్లాడు. అందరూ ఇటే చూస్తున్నారు. అయినా నువు మాట్లాడేది ఏమిటో నా కర్థం కావట్లా.'' ఈలోగా కౌంటర్ దగ్గర్నుండి 22 ఏళ్ళ అబ్బాయి వచ్చి అలివేలు మొగుడి ప్రక్కన నుంచున్నాడు.

"అబ్బా ఎంత నంగనాచిలా మాట్లాడుతున్నారు— ఏమీ తెలియనట్లు. అదే మీ స్టెనో దాని అంతు తేల్చేయ్యాలనే వచ్చాము.'' ఏ మాత్రం గొంతు తగ్గించకుండా అంది అలివేలు.

"స్టెనోనా! స్టెనో ఏమిటి? నన్ను వల్లో వేసుకోవడం ఏమిటి? ఇదిగో ఇతనే మా ఆఫీసులో స్టెనో'' ప్రక్కనే వున్న కుర్రాడిని చూపిస్తూ అన్నాడు.

"ఈ అబ్బాయి స్టెనోనా. స్టెనో లెక్కడయినా అబ్బాయిలు ఉంటారా? అందమయిన అమ్మాయిలే స్టెనోలుగా పనిచేస్తారని నాకూ తెలుసు. ఎన్నో నవలల్లో చదివాను. ఎన్నో సినిమాలలో చూసాను. నేను చచ్చినా నమ్మను.'' ఆరో తరగతి ఆరుసార్లు తప్పగానే పెళ్ళయిపోయింది అలివేలుకు. మొగుడు ఆఫీసుకు వెళ్ళగానే మార్నింగ్‌షోలకు చెక్కెయ్యడం. చెత్త నవలలు అద్దెకు తెచ్చి చదవటం, అమ్మలక్కలతో కబుర్లు— ఇదే అలివేలు దినచర్య. ఆ సినిమాలు, నవలల్లో లాగానే చెడ్డ స్టెనోలు, టైపిస్టులు ఆఫీసుల్లో ఉంటారని నమ్మకం.

పరిస్థితి అర్థమయింది స్టెనో కుర్రాడికి. "అక్కయ్యగారూ మీరు పొరబడుతున్నారు. నేను నెల రోజుల క్రిందటే ఈ ఆఫీసులో స్టెనోగా జాయినయ్యాను. సార్ నాకు వర్కు నేర్పుతున్నారు. ఆ చనువుతోనే మా ఇంటికి తీసుకెళ్ళేవాడిని. ఇక్కడ మా అమ్మా, నేను ఉంటాము. మా అమ్మ ఏమయినా స్పెషల్ టిఫిన్‌గాని, స్వీట్‌గానీ చేస్తే సార్‌కిమ్మని మరి కొంచం ఎక్కువ పెట్టేది టిఫిన్ బాక్సులో. అందుకే మీరు ఇచ్చి పంపిన టిఫిన్ తినలేకపోయేవారు. మీరు స్టెనోతో కలసి టిఫిన్ తినడం అంటే, ఏదేదో ఊహించుకు

న్నారు. మేం ఆఫీసులో వేసే పనులనుబట్టే పిలుచుకుంటాం. అందుకే మీకు నా పేరు తెలిసే అవకాశం రాలేదనుకుంటా'' అని సర్దిచెప్పేసరికి అలివేలు, ఆండాళ్ళు తమ తెలివితక్కువ తనానికి, తొందరపాటుకి సిగ్గుతో తల వంచేసుకున్నారు. మనసులో మాత్రం ఇద్దరు పెళ్ళాలు సిన్మాలను తీసే దర్శకులని తిట్టుకున్నారు. అక్కడ చేరిన ఆఫీసు స్టాఫ్ అంతా ఘొల్లున నవ్వేశారు.

శ్రీ ఉమావాణి
నాగరాజకుమారి

### స్కూల్


దారినపోతున్న సుబ్బారావుని ఆపి అడిగాడు అప్పారావు— ''ఏమయ్యా మీ వాడు డబ్బులు తీసుకొని ఇంట్లోనించి పారిపోయాడన్నవ్‌గా! ఇప్పుడు దొరికాడా?''

''ఆ! ఇప్పుడు బుద్ధిగా ఇంటికి వచ్చేశాడు. అందుకే వాణ్ని స్కూల్లో జాయిన్ చేశాను'' చెప్పాడు సుబ్బారావు.

''అది సరే ఇంతకీ ఏ స్కూల్లో'' అడిగాడు అప్పారావు.

''బోర్‌స్టల్ స్కూల్లో'' చల్లగా చెప్పాడు సుబ్బారావు.

— బి.డి.వి. ప్రసాద్



''పాపిష్టిదాన్ని మిమ్మల్ని ఎంత అనుమానించానండీ. ఈ పాపానికి మీరేం శిక్ష విధించినా సంతోషంగా భరిస్తానండీ. నన్ను క్షమించండి'' అంటూ వెంకటపతి కాళ్ళమీద తపీమని పడిపోయింది. అతని పాదాన్ని కళ్ళకద్దుకుంటూ.

అలివేలు మొగుడుకి మాత్రం వచ్చేంత అవమానంగా అన్పించింది. పెళ్ళాన్ని రిక్షా ఎక్కిస్తూ— ''ఇప్పటికైనా ఆ వెధవ నవల్లు, పిచ్చి సిన్మాలూ చూడటం మానేయి. నీ బుర్ర బాగుపడుతుంది'' మెల్లిగా అన్నాడు అలివేలుతో.

అప్పటి నుండీ స్టెనో కుర్రాడిని ఆఫీసులో అందరూ— ''వెంకటపతి సెకండ్ సెటప్'' అని ముద్దుగా పిలవటం మొదలు పెట్టారు. ●